విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 09, డిసెంబర్ 2023

సీపీఐ నాయకుడు శ్రీనివాసులు అకాల మృతి

పలువురు ప్రముఖులు నివాళి-ఆయన మృతి సీపీఐకి తీరని లోటు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు గత మూడు రోజుల నుండి అనారోగ్యతో ఇబ్బందులు పడుతూ గురువారం రాత్రి కర్నూలు ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. శ్రీనివాసులు మృతికి పలువురు సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు, ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి సీపీఐకి తీరనిలోటని సీపీఐ నాయకులు అన్నారు. మృతదేహానికి ఆత్మకూరులోని అర్బన్ కాలనీలోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్యలు చరవాణి ద్వారా శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో మాట్లాడి సంతాపం, సానుభూతిని తెలిపారు. అనంతరం సీపీఐ కార్యాలయం నందు ఆయన శ్రీనివాసులు మృతదేహానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, రఘు రాముడు, ప్రసాద్, భాస్కర్, సుబ్బరాయుడు, శివయ్య, సామన్న, శ్రీనివాసులు,ఎఐఎస్ఎఫ్ ప్రతాప్, శ్రీనివాసులు, బీఎస్పీ స్వాములు, మాలమహానాడు అబ్రహం, ఏఐటీయూసీ సుంకయ్య, శ్రీనివాసులు, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ సుగుణమ్మ, ఏపీ జీఎస్ వెంకటరాముడు, ప్రసాద్, ప్రతాప్, వెంకట శివుడు, బిసన్న, టీడీపీ నాయకులు గోవిందా రెడ్డి, కేశవరెడ్డి, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి తిమోతి, సిపిఎం నాయకులు ఏసురత్నం, రణధీర్, రామ్ నాయక్, నరసింహ నాయక్, పాత్రి కేయులు నరేష్‌రెడ్డి, హరీష్ కుమార్, నరసింహులు,ఆంజనేయులు, విలేకరి జోసఫ్, శేఖర్, డేవిడ్, సురేష్, స్నేహితులు, పార్టీ నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఐ కార్యాలయం నుండి దహన సంస్కరణ కోసం శ్రీనివాసులు సొంత ఊరు కొత్త పోలూరుకు తీసుకెళ్లారు. కార్మికులు, కర్షకులు, ప్రజల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు, ఆందోళనలు చేశారని ఆయన ఆకస్మిక మరణం ఎంతో బాధ కలిగిస్తుందని పలువురు సంతాపం తెలిపారు.

బనగానపల్లె : జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు శ్రీనివాసులు మృతి బాధాకరమని గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాలింగిరి రాముడు పేర్కొన్నారు.ఆయన మృతి పార్టీ కి తీరని లోటన్నారు. శ్రీనివాసులు మృతికి సంతాపం తెలియచేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

మహా ప్రభో.. స్మశాన స్థలం కేటాయించండి

తోడేండ్లపల్లె గ్రామ దళితుల మొర

విశాలాంధ్ర-చాగలమర్రి: ఎన్నో సంవత్సరాలుగా స్మశానం లేక చెరువుగట్లు, పొలం గట్లు, వాగు వంకలు వారన మృతదేహాలను పూడ్చి పెడుతున్నామని స్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ మండలం లోని తోడేండ్లపల్లె గ్రామ దళితులు సంజీవ రాయుడు, బాల గురయ్యా, ప్రవీణ్,ఏసయ్య ఓబన్న, ఓబులేసు వెంకటపతి, చెన్నయ్య మరో 40 మంది సంతకాలతో కూడిన వినతిపత్రం డిప్యూటీ తహసీల్దార్‌కు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు స్మశాన స్థలం కోసం దరఖాస్తు చేస్తున్నప్పటికిని సంబంధిత అధికారులు స్పందించడం లేదన్నారు. కనీసం దళితునికి స్మశానంలో నైనా సమానత్వం కల్పించండి అంటూ అధికారులను ప్రజా ప్రతినిధులను విన్నవించినా ఫలితం లేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం ద్వారానైనా స్మశాన స్థలం కోసం భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని వారు కోరారు. అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్‌కు తెలియచేసి ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి తమ గోడును విన్నవించు కుంటామని తెలిపారు.

మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలి

విశాలాంధ్ర-పాణ్యం : మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించినప్పుడే అత్యాచారాల నివారణ సాధ్యమని శాంతిరాం మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓంకారం సింధుజ పేర్కొన్నారు. మహిళ లపై లైంగిక వేధింపులు, నివారణ అంశంపై శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలన్నారు. మహిళల గొంతులను వేదికగా అం దించడం ద్వారా మహిళా సాధికారత సాధ్యమన్నారు.దుర్భాషలతో వేధించడం, చూస్తున్నట్లు వ్యక్తిని అవమానించడం, ఇబ్బంది పడే చర్య లకు పాల్పడడం వంటివి లైంగిక వేధింపుల కిందికి వస్తాయ న్నారు. మహిళా అనుమతి లేకుండా చేసే ప్రతి పని లైంగిక వేధింపులేనన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. జయచంద్ర ప్రసాద్, డీన్ డా.అశోక్‌కు మార్,ఐసీసీ చైర్మన్ డా.సోఫియా ప్రియదర్శిని, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సత్య ప్రకాష్, విద్యార్థినీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించారు..ప్రారంభం మరిచారు

విశాలాంధ్ర -బనగానపల్లె: పట్టణంలోని సర్కిల్ కార్యాలయం నుండి మార్కెట్ వీధి రహదారి కలుపుతూ ఉన్న కాలనీలో పాత సీసీరోడ్డు పాడువడంతో ఇటీవల నూతన సీసీరోడ్డు నిర్మించారు. నూతన సీసీ రోడ్డు నిర్మించి సీసీ రోడ్డు క్యూరింగ్ కొరకు మట్టి కట్టలు వేసి నీటితో క్యూరింగ్ సాగుతోంది. దాదాపు నెల రోజులు గడుస్తున్నటికీ గుత్తేదారు నీళ్లు పోయిస్తూనే ఉన్నారనీ, దీంతో రహదారికి ఇరువైపులా కిరాణ దుకాణాలు, మెడికల్ షాపులు, బుక్ స్టాల్స్,చిన్న షాపులు అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్న వారు వ్యాపారం జరగక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని దుకాణాల నిర్వహకులు కోరుతున్నారు.

వివరణ : మండల అభివృద్ధి అధికారి శివరామయ్య మాట్లాడుతూ నూతన సీసీ రోడ్డు క్యూరింగ్ కొరకు 28 రోజులు నీటితోనే ఉంటుందని, త్వరలోనే రోడ్డుపై ఏర్పాటు చేసిన మట్టి కట్టను తొలగిస్తామని శివరామయ్య వెల్లడించారు.

లతీఫ్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -ఆత్మకూర్ టౌన్ : ఆత్మకూరు పట్టణానికి చెందిన వార్డ్ లతిఫ్ అనేవ్యక్తి అనారోగ్యంతో బాధ పడుతున్నడూ ఈవ్యక్తికి మంచంలో నుంచి లేవలేని పరిస్థితిలో ఇతను ప్రస్తుతంఉన్నాడు. శస్త్రచికిత్స అనంతరం అతనికి బాడీ ఇన్ఫెక్షన్ కారణంగా కొన్ని నెలలుగా మంచంలో ఉండి అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న కొప్పురపు రవిప్రసాద్ దయా హృదయముతో తనవంతుగా రూ.5 వేలు ఆర్థిక సహాయం చేసినాడు ఇతనికి అబ్బాయి హైదరాబాదులో గౌండ కూలిగా పనిచేస్తున్నాడు.

విద్యార్థుల పట్ల ఆర్డీటీ ఔదార్యం

విశాలాంధ్ర - రుద్రవరం: మండల పరిధిలోని పెద్దకంబలూరు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల పట్ల ఆర్డీటీ సంస్థ తన ఔదార్యాన్ని చాటుకుంది. శుక్రవారం పెద్ద కంబలూరు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 84 మంది నిరుపేద విద్యార్థులకు ఆర్డీటీ సంస్థ రీజినల్ డైరెక్టర్ పుష్పలత సైకిళ్లను అందజేశారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది నరసింహుడు అధ్యక్షతన మండల విద్యాధికారి కోటయ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యున్నతికి ఇదివరకే పలు క్రీడాకారులలో నైపుణ్యతను చాటిన విద్యార్థులను ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణనిచ్చి ఉన్నత స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచేందుకు విద్యార్థులను పంపించడం జరిగిందన్నారు. విద్యతో పాటు విద్యార్థులు శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందేందుకు ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుంటామన్నారు. పెద్దకంబలూరు గ్రామ విద్యార్థుల స్థితి గతులను దృష్ట్యా ఆర్డీటీ సంస్థ ముందుకొచ్చి ఎన్నో సహాయ సహకారాలను అందించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీటీ ఏరియా మేనేజర్ వేమయ్య, ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య, సీపీఐ మండల అధ్యక్షుడు బాలనరసింహుడు, పాఠశాల సిబ్బంది, సీపీఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రబీ సీజన్లో సాగు చేసిన పంటలను రైతులు తప్పనిసరిగా ఈ-పంట నందు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి సునీత తెలిపారు. శుక్రవారం దొర్నిపాడు రైతు భరోసా కేంద్రంలో మండలస్థాయి సలహా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏవో సునీత పంట కోత ప్రయోగాల దిగుబడుల గూర్చి చర్చించడం జరిగింది. మరియు పత్తి పంటలో వచ్చు గులాబీ రంగు పురుగు, జొన్న పంటలో వచ్చే కత్తెర పురుగును అరికట్టడానికి పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గూర్చి చర్చించారు.

మత్స్యకార కుటుంబాలు వైసీపీలోకి

విశాలాంధ్ర-నంద్యాల: బిల్లలాపురం హరిజన మత్స్య కార సంఘానికి చెందిన 30 కుటుంబాలు శుక్రవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరాం, సుబ్బయ్యల ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైసీపీలో చేరారు.వారికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ టీడీపీ వీడి వైసీపీ చేరడం అభినందనీయమన్నారు.అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.2024 ఎన్నికల్లో వైసీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ దిబ్బన్న, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, చిన్నఓబులేసు, లక్ష్మి నారాయణ, ఓబయ్య, రాజశేఖర్, పుష్పరాజ్, స్వామిదాస్, కృష్ణలు పాల్గొన్నారు.

నాపరాళ్ల పరిశ్రమను నాశనం చేసింది వైసీపీనే

అసమర్థ ఎమ్మెల్యే కాటసాని అంటూ బీసీ విమర్శ

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : వేలాదిమంది పేదల కూలీ లకు ఉపాధి కల్పిస్తున్న నాపరాల పరిశ్రమను వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు.పేదోడి రాయిగా ఉన్న పరిశ్రమపై మోయలేని పన్నులను విధించి అధోగతి చేశారన్నారు. శుక్రవారం చింతలాయపల్లిలో 'బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ'లో ఆయన పాల్గొన్నారు. గ్రామ టీడీపీ నాయకులు అంబటి జయలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే బీసీ ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బీసీ మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో నాపరాల పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు ప న్నులు తగ్గించి ఆదుకున్నామన్నారు.రాయల్టీ పెంపుతో పాటు, సెక్యూరిటీ డిపాజిట్ మూడింతల పెంపు, డెడ్‌రెంట్ పదింతల పెంపు, డి.ఎం.ఎఫ్ , సి.ఎఫ్.ఓ, సి.ఎఫ్.ఈ, ఈసీ, మైనింగ్ ప్లాన్ వంటి వాటిని అమలు చేయడంతో మైనింగ్ యజమానులు కూలీలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇతర వైసీపీ నాయకులు రాయల్టీ తనిఖీకేంద్రం లేకుండా ఎత్తివేస్తామని హామీ ఇచ్చి యజమానులను కూలీలను మోసం చేశారని ధ్వజ మెత్తారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కూడా విఫలమైందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు ఐవీ పకీరారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్ రెడ్డి,వి.ఆర్. లక్ష్మీరెడ్డి, నంద్యాల రామేశ్వర రెడ్డి,వివేక్,కోటపాడు శివరామిరెడ్డి, ఎల్ఐసి రవి ప్రకాష్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధి లోని యర్రగుంట్ల గ్రామానికి గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల బిజెంద్రారెడ్డికి నాయకులు కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ పూలమాలలు వేస్తూ ఘనస్వాగతం పలికారు. సమస్యలను ఓవైపు వింటూ మరోవైపు పరిష్కారానికి అధికారులను ఆదేశిస్తూ కార్య కర్తల నాయకుల ఉత్సాహం మధ్య ఎమ్మెల్యే కార్యక్రమం సాగింది. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలి అంటే జగనన్న ప్రభుత్వం మళ్ళీ రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్ వసీం, మండల వైసీపీ కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి, సర్పంచ్ సుభాన్‌వలి, ఉపసర్పంచ్ సత్తారు ప్రతాపరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాజ కృష్ణారెడ్డి, కందుల ప్రసాద్‌రెడ్డి, తిమ్మయ్య, పసుల శంకర్, ఇతర ఎంపీటీసీలు వార్డు మెంబర్లు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను తొలగించాలంటూ కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర - నంద్యాల: జిల్లా పరిధి లోని ఆయా ప్రాంతాల్లోని గ్రామాల పరిధిలో బోగస్ ఓట్లను మరోమారు పరిశీలించి తొలగించాలని కోరుతూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధ్వర్యంలో ఎంపీ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషలు కలసి జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సామున్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ టీడీపీ నేతలు తమపై బురద జల్లే ప్ర యత్నం చేస్తున్నారని, బోగస్ ఓట్లను తాము చేర్పిస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. సీఎం జగన్ సూచన మేరకు జిల్లాలో ఓటర్ జాబితా నుంచి బోగస్ ఓట్లను అధికారులు పరిశీలించి తొలగించాలని కోరామన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర -నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సామూన్ పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్సార్ నగర్‌లో మైనారిటీ ఉర్దూ కళాశాల వసతి భవనాలకు సంబంధించిన భూమి పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎంపీ పోచా బ్రహ్మా నంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ మాబున్ని సా, జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమాన్, నంద్యాల డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహ పర్వీన్, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ అబ్దుల్ కలాం, కౌన్సిలర్ సావిత్రమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథు లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కాలేజ్ భవనానికి రూ.1.99 కోట్లు, వర్కింగ్ ఉమెన్ వసతి భవనాలకు రూ.2.10 కోట్లు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి భవనాలకు రూ.4.21 కోట్లు, ప్రీ మెట్రిక్ బాలుర వసతి భవనాలకు రూ.2.10 కోట్లు, ముస్లిం మైనారిటీల కోసం సద్భావ మండపం కోసం రూ. 1.40 కోట్లు వెరసి రూ. 11.82 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభ్యు న్నతికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, గతంలో మైనా రిటీ బాలికలు ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల లో చదివేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి సమస్యను పరిష్కరించేందుకు సొంత నిధులతో అధ్యాపకులకు జీతాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి ఉర్దూ జూని యర్ కళాశాల, వసతిగృహం తదితర సంక్షేమ భవనాలకు నిధులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. సీఎం స్పందించి భవనాల నిర్మాణానికి రూ.12 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు.

మల్లన్న సేవలో ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర- శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలమహా క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దేవాదాయ శాఖ మంత్రి అయిన కొట్టు సత్యనారాయణ కుటుంబ సమేతంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద కార్యనిర్వహణ అధికారి డి.పెద్దిరాజు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీర్వచనం మండపంలో మంత్రిని ఆలయ అర్చక వేద పండితులు ఆశీర్వదించి స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు. కార్యనిర్వణ అధికారి స్వామి అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాలను ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు అందించారు.

ఓటర్ల జాబితాపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : ఓటర్ల జాబితా నమోదులో నిర్లక్ష్యం వహిస్తే బిఎల్వో లపై చర్యలు తప్పవని తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయా గ్రామాల బిఎల్వో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బిఎల్వోలు నమోదును సక్రమంగా చేయాలని, చేర్పులు, తొలగింపులు సవరణల నమోదు కొరకు వచ్చిన క్లైములను విచారణ చేసి కార్యాలయంలో ఇవ్వాలన్నారు. ఆరోపణలు రాకుండా పగడ్బందీగా చేపట్టాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల కమిషన్ చట్టాల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. సమావేశంలో సూపర్వైజర్లు భాస్కర్ రెడ్డి,నాగరాజు, ఆయా గ్రామాల బిఎల్వోలు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండి సహకరించండి

యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే దిగుబడులు సాధ్యం

విశాలాంధ్ర-చాగలమర్రి : గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలివ్వాలని వ్యవసాయశాఖ ఆళ్లగడ్డ ఏడీ రామ్మో హన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన చాగలమర్రి లోని మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రబీ, ఖరీఫ్ సీజన్లలో సాగు చేసి పంటలకు ఈ క్రాప్ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సరైన రీతిలో సలహాలూ, సూచనలివ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రంగనేతాజీ ఏఈవో మంజుల పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలంలోని సాంఘిక రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది అందులో డిస్టిక్ అగ్రికల్చర్ అడ్వైజరి బోర్డు చైర్మన్ రాజా మోహన్ రెడ్డి మార్కెట్ యార్డ్ చేర్మెన్ ఎం బాలస్వామి ఆత్మకూర్ అర్బన్ చేర్మెన్ మెహబూబ్ భాష మరియు వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఆర్ బి కె సిబ్బంది రైతులు హాజరయ్యారు అందులో వ్యవసాయ సస్య రక్షణ చర్యల గురించి రబీ పంట నమోదు పంట వేసిన ప్రతి రైతు ఆర్.బి.కె ద్వారా నమోదు చేసుకోవాలని అదేవిధంగా ఎం.ఎస్.పి రేటు కంటే తక్కువ ధర ఉన్నప్పుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారని తెలియజేయడం జరిగింది ఉద్యాన శాఖ అధికారి చందన మాట్లాడుతూ ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాయితీలపై తైవన్ స్ప్రెయర్లు మెనీ ట్రాక్టర్లు పవర్ టీల్లర్లు మరియు మిరప పంటలు రసం పీల్చి పురుగుల కి జిగుదు అట్టలు ఉపయోగించిన రైతులకు ఒక హెక్టారుకు 12,500 రాయితి ఇవ్వడం జరుగుతున్నవి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పశువు సంరక్షణ శాఖ అధికారి రవిశంకర్ పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణ మత్స్యశాఖ అధికారి భరతలాల్ నాయక్ ఏ ఈ ఈ సిద్దాపురం శరబా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం : వ్యవసాయ రైతులు సాగుచేసిన వివిధ పంటలపై రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలైన దిగుబడులను సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ఆయన మండల స్థాయి సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఈ పంట నమోదును చేసుకోవాలన్నారు. అనంతరం వంట కోత ప్రయోగాలు ,దిగుబడును అడిగి తెలుసుకున్నారు. పత్తి పంటలో వచ్చు గులాబీ రంగు పురుగు, జొన్న పంటలో వచ్చే కత్తెర పురుగును అరికట్టడానికి పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు ,మండల స్థాయి సలహా కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె: ప్రమాదంలో గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం గుత్తి - బనగానపల్లె మార్గంలోని జోలాపురం మెట్ట సమీపంలో ఎదురెదురుగా కార్లు ఢీ కొన్నాయి. అందులోని ప్రయాణికులకు గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ గాయపడిన వారి దగ్గరికి వచ్చి తన సొంత వాహనంలో హాస్పిటల్‌కు చేర్చి దాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

విద్యుదాఘాతంతో మహిళలకు గాయాలు

విశాలాంధ్ర -గడివేముల : ఇద్దరు మహిళలు విద్యుదాఘాతానికి గురైన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన గడివేములలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. స్థానిక బొల్లవరం రస్తాలోని వరిమడిలో వరి కోస్తుండగా విద్యుదాఘాతానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బాణాల దేవమ్మ, కొమ్ము శ్యామలమ్మలు తీవ్రగాయల పాలయ్యారు. గమనించిన స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.ప్రమాదానికి కారణం పొలంలోని విద్యుత్ తీగలు పూర్తి కిందికి ఉండటంతోనే ప్రమాదం జరిగిందన్నారు.

సమస్యలు వింటూ ... సంక్షేమం వివరిస్తున్న జనసేన

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల కేంద్రంలోని పలు వార్డులలో జనసేన పార్టీ యువ నేత ఇరిగేల ప్రతాప్ రెడ్డి రెండోరోజు పర్యటించారు. శుక్రవారం 2,3,వార్డుల్లో పర్యటించడానికి వచ్చిన ప్రతాప్‌రెడ్డికి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఇరిగెల అభిమానులు ఘన స్వాగతం పలికారు.వార్డులలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ జనసేన తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన ఉమ్మడి మ్యానిఫెస్టోను అమలు చేయబోయే సంక్షేమాన్ని ప్రతాపరెడ్డి వివరించారు. వార్డులలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య కాలనీ ప్రజలను బాధిస్తున్నదని గ్రామపంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను తీర్చాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన మండల ఇన్చార్జి వసుల నరేంద్ర, మండల నాయకులు పెసరాయి చాంద్ భాషా, ఆలమూరు గౌస్, ఇబ్రహీం, నాగరాజు శెట్టి,బాలయ్య,మాలి, తేజ, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభమైన నూతన గృహ ప్రవేశాలు

విశాలాంధ్ర- రుద్రవరం : మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో రేంజ్ అధికారి, సెక్షన్ అధికారులకు నూతనంగా నిర్మించిన గృహ సముదాయాలు శుక్రవారం ప్రారంభించారు. గతంలో అటవీ శాఖ రేంజ్ ఉన్నతాధికారులకు ఉన్న నివాసాలు శిథిలావస్థకు చేరడంతో ఇటీవల ఉన్నతాధికారులు నూతన భవనాలను నిర్మించేందుకు నిధులు కేటాయించడంతో నూతన గృహ నిర్మాణాలను చేపట్టారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు, సెక్షన్ అధికారి నాగరాజులు సాంప్రదాయ బద్ధంగా వారి వారి పద్ధతులలో నూతన గృహ ప్రవేశాలను చేపట్టారు.అతిథులకు, సిబ్బందికి భోజన సదుపాయాన్ని కల్పించారు. కార్యక్రమంలో పలువురు సెక్షన్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రజల అందుబాటులోకి దంత వైద్యశాల

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో శుక్రవారం నాట్ల భవన్ కాంప్లెక్స్‌లో దంత వైద్యశాలను మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కోవెలకుంట్లలోని దంత వైద్యశాల ప్రారంభించడం శుభ సూచకమని ఆయన అన్నారు. మండలంలోని ప్రజలు దంతాలు నొప్పించడంతో సుదూర ప్రాంతమైన కర్నూలు, నంద్యాల వెళ్లి చూయించుకున్న పరిస్థితి ఉండేదన్నారు. అలా కాకుండా మన కోవెలకుంట్ల మండలంలో ఏర్పాటు చేయడం దానికి నేను ప్రారంభోత్సవానికి రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి, ఆమదాల మద్దిలేటి, మురళి,అభిలాష్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శిల్పా కార్తీక్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర -ఆత్మకు రూరల్ : మండల పరిధిలోని కరివేనకు చెందిన పుల్లయ్య ఇంటికి వెళ్లి కలసి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకునేందుకు వెళ్లిన నియోజకవర్గ యువ నాయకులు శిల్ప కార్తీక్‌రెడ్డికి శుక్రవారం గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు,జడ్పిటిసి సభ్యులు,మండల మరియు పట్టణ నాయకులు ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కరివేన గ్రామం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 512 రద్దు చేయాలని కోరుతూ ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం నిరసన వ్యక్తం చేసిన అనంతరం సీనియర్ న్యాయవాది శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జీవో 512ను తక్షణమే ఉపసంహరించు కోవాలన్నారు. దీంతో భూముల హక్కులపై ఏవైనా తప్పులు జరిగితే హక్కు దారులు న్యాయస్థానంలో పోరాడే అవకాశాన్ని కోల్పోతారన్నారు. బాధిత భూ యజమానుల ప్రాథమిక హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందన్నారు.
కార్యక్రమంలో న్యాయవాదులు రమణయ్య, సుబ్బరామిరెడ్డి, మురళీధర్ గౌడ్, గోపాల్‌రెడ్డి, మురళీమోహన్, సరిత, షాహినాబేగం తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 09, డిసెంబర్ 2023

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

మండల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - ఆస్పరి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎస్టీయూ ప్రధాన ధ్యేయమని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు) జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ మెయిన్ స్కూల్లో విరామ సమయంలో ఎస్టియు మండల కౌన్సిల్ సమావేశాన్ని ఎస్టియు జిల్లా కౌన్సిలర్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్టీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప, జిల్లా కౌన్సిలర్ పెద్దయ్యలు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ వివక్ష తగదని, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేసి పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్టియు మండల కౌన్సిల్ సమావేశాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షులుగా రామంజిని, ప్రధాన కార్యదర్శిగా మురళీకృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎస్‌టియు జిల్లా, మండల, నాయకులు లక్ష్మీపతి, యల్లప్ప, జ్యోతిమూర్తి, శ్రీనివాసులు, జ్యోతిలక్ష్మి, పెద్దయ్య, నాగరాజు, వినోద్ కుమార్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగుదారులకే పట్టాలిచ్చి న్యాయం చేయాలి

విశాలాంధ్ర - ఆస్పరి : పేదల సాగులో ఉన్న భూములపై ప్రభుత్వం సమగ్రమైన సర్వే జరిపించి భూహక్కు పత్రాలను ఇచ్చి నిరు పేద రైతులకు అండగా నిలవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య జిల్లా రెవిన్యూ అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో యాటకల్లు రెవిన్యూ పరిధిలోనే సాగు బడిలో ఉన్న నిరుపేద రైతులకు భూహక్కు పత్రాలు ఇచ్చి న్యాయం చేయాలని తాసిల్దార్ కుమారస్వామికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ పూర్వపు కాలము నుండి యాటకల్లు రెవిన్యూ పరిధిలోనే దొడగొండ, తొగలగల్లు, కల్లపర్రి, యాటకల్లు గ్రామాలలోని నిరుపేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ జీవనం పొందుతున్నార న్నారు. గతంలో రెవెన్యూ అధికారులు మ్యానువల్ గా వారికి పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఆ భూములలో రైతులు బోర్లు, పైపులు వేయించుకొని పంటలు పండించుకుంటున్నారని పేర్కొన్నారు. భూ రిసర్వే పేరుతో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న వారికి పట్టాలిస్తామని ప్రభుత్వం చెబుతున్న దానిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి తక్షణమే రైతులు ఎక్కడైతే భూములు సాగు చేసుకుంటున్నారో అక్కడే వారికి భూహక్కు పత్రాలు మంజూరు చేసి ఆ భూములకు హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొగలగల్లు సర్పంచ్ అంజినయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఉరుకుందు, వెంకటేష్, రంగన్న, హనుమంతు, మోహన్, సత్యన్న, లచప్ప, ఈరన్న, రైతులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగాక కాదు జరగకముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశంలో పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ మాట్లాడారు సమావేశంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సభ్యులుగా ఉన్న జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రత పరంగా చేయాల్సిన తనిఖీలను తేలిగ్గా తీసుకోకూడదన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఎంతోమంది ప్రాణాలు పోయేందుకు కారణం కాకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో పెద్ద పరిశ్రమలు ఎక్కువ లేవని ఉన్న కొన్ని పరిశ్రమల ద్వారా ప్రాణ నష్టం, ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందుగా నిరోధించడానికే డిస్టిక్ క్రైసిస్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని, జరిగాక మేనేజ్ చేయడానికి కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అనుకోని ప్రమాదాల వల్ల మనం కూడా బాధితులయ్యే అవకాశం ఉంటుందనే భయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమలు, బాయిలర్స్, ఫ్యాక్టరీస్ తదితర శాఖలు వారి పని వారు చేయాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు జరిగినపుడు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్ తదితర వ్యవస్థలను మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు.. రాష్ట్రస్థాయి క్రైసిస్ గ్రూప్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి మాసంలో లక్ష్మీపురంలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదే రీతిలో ఈ నెల 21వ తేదీన గొందిపర్ల వద్ద నున్న ఆల్కలీ పరిశ్రమలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో ఆర్డీఓ హరిప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ముని ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఆర్టీఓ రమేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామగిడ్డయ్య, పరిశ్రమల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ, డిటిఓలకు షోకాజ్ నోటీసు లిచ్చిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు నవంబర్ నెల జీతాలు, పెన్షన్లు ఇంతవరకు చెల్లించలేదని, మీ కార్యాలయం ముందు నిరసన ఎందుకు చేయకూడదో కారణాలు తెలియజేయాలని డిమాండ్ చేస్తూ షోకాజ్ నోటీస్‌ను కర్నూలు జిల్లా డిఈఓ, డిటిఓ లకు ఇచ్చినట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న మరియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్. గోకారి, టి.కె.జనార్ధన్ లు తెలిపారు. ఈ మేరకు వారు తేదీ 08న కర్నూలు జిల్లా కేంద్రంలోని డిఈఓ ఛాంబర్‌లో విద్యాశాఖదికారి వి.రంగా రెడ్డి, డిటిఓ ఛాంబర్‌లో జిల్లా ఖజానా అధికారి రామచంద్ర రావు లను కలిసి పెండింగ్ జీతాలు, పెన్షన్లు, ఆర్జిత సెలవు, భవిష్యనిధి, కరువు భత్యం, పీఆర్సీ బకాయిల చెల్లింపు గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మార్గదర్శకాలు క్లాజ్ (బి), (సి) నిబంధనల ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు, పెన్షన్లు చెల్లించాలని ఉందని, ఎందుకు చెల్లించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల, ఉద్యోగుల, పెండింగ్ బకాయిలు ఆర్జిత సెలవు, భవిష్య నిధి, జీవిత బీమా, కరువు భత్యం, 11 వ పీఆర్సీ బకాయిలు దాదాపు 30 వేల కోట్లు ఎప్పుడు చెల్లిస్తారో తెలపాలని, కనీసం ఒకటో తారీకు జీతాలు చెల్లించే పరిస్థితులు లేకపోవడం చట్ట విరుద్ధమని, అత్యంత బాధాకరమని విమర్శించారు. సకాలంలో జీతాలు రాక ఉపాధ్యా యులు బ్యాంక్‌లకు నెలసరి వాయిదాలు చెల్లించలేక పెనాల్టీ కడుతూ 'డి ఫాల్టర్స్" గా మిగిలిపోయారని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు జీతాలు ఒకటో తేదీ చెల్లించి, కేవలం ఉపాధ్యాయు లకు మాత్రమే పదో తేదీ వరకు చెల్లించకుండా ఆలస్యం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులను, ఉపాధ్యాయులను విభజించి పాలించాలని కుట్ర పన్నినట్లు అర్థమవుతుంది అని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలానే కొనసాగితే 2024 లో రాబోయే సాధారణ ఎన్నికలలో గుణపాఠం చెప్పడానికి ఉపాధ్యాయులు ఉద్యోగులు, కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాగరాజు, నాయకులు సుధాకర్ గౌడ్, శ్రీధర్, గోవిందు నారాయణ, పాల్గొన్నారు.

శ్రీనివాసులు మృతికి సంతాపం...బి.గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సీపీఐ ఆత్మకూరు నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్, శ్రీనివాసులు అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడం చాలా దిగ్భ్రాంతి కి గురి చేసిందని, ఆయన మృతి సీపీఐ కి తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసులు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా, ఏఐటీయూసీ నాయకులుగా చాలా కాలం నుండి పనిచేస్తున్నాడని పేద ప్రజలు, కార్మికులు, అట్టడుగు వర్గాల ప్రజలకు నిరంతరం పోరాటాలు చేశాడన్నారు. అలాంటి నాయకుడు ఈరోజు మృతి చెందడం చాలా బాధ కలిగించిందని ఆయన మృతి పార్టీ ప్రజా సంఘాలకు తీరనిలోటని సీపీఐ కర్నూలు జిల్లా సమితి తరఫున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు బి.గిడ్డయ్య తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడినవారమవుతామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జిభరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్లోని హెచ్.డి. ఎఫ్.సి బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రక్తదానం చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి అభినందించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ అత్యవసరంగా బ్లడ్ కావాలంటూ సోషల్ మీడియాలో ప్రతి రోజూ ఎంతో మంది పోస్టులు పెడుతున్నారన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ సరైన సమయంలో రక్తం అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. బ్యాంకు ద్వారా సేవలు అందిస్తూనే ప్రజల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీవో 512 ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : జీఓ నెం 512 ను రద్దుచేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. శుక్రవారం కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగభూషణం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం వి చక్రపాణి ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి జిల్లా కోర్టు నుంచి పాత బస్టాండు, రాజ్‌విహార్, శ్రీకృష్ణదేవరాయ విగ్రహం, కలెక్టరేట్ వరకు న్యాయవాదులు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాధులు మాట్లాడుతూ జీవో నెంబర్ 512 వెంటనే రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున అందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎస్. రామంజులు, ఖాదర్ బాషా, ఓంకార్, రవికాంత్ ప్రసాద్, మోహన్ రెడ్డి, రవి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల పరిధిలోని కంబదహాళ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉప్పరి మాధమ్మ (73 సంవత్సరాలు) వారి స్వగృహంలోననే శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మృతి చెందింది. 2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు గ్రామానికి సర్పంచ్ గా పని చేస్తూ గ్రామంలో ఎటువంటి సమస్యలకు తావివ్వకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించింది. మాజీ సర్పంచ్ ఉప్పరి మాధమ్మ మృతి చెందడంతో గ్రామస్తులు ఆమె గ్రామానికి చేసిన సేవలను గురించి చర్చించుకుంటున్నారు. మాజీ సర్పంచ్ ఉప్పరి మాధమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న మిగతా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పురుగు మందుల పిచికారి లో జాగ్రత్తలు తప్పనిసరి

విశాలాంధ్ర - వెల్దుర్తి : రైతులు పురుగు మందులను పంటలకు పిచికారి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్ కుమార్, వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్ రెడ్డిలు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రామళ్ళ కోట గ్రామానికి చెందిన మాసుంవలీ రైతు పొలం నందు పురుగు మందులు పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై రైతులకు అవగాహన కల్పించారు. మండల ఎంఏఓ అక్బర్ భాష, సింజెంట కంపెనీ ప్రతినిధి వాసుదేవరెడ్డి, ఆర్బికె ఇంచార్జ్ సాంబశివుడు, రైతులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులపై చులకనగా మాట్లాడినందుకే హత్య చేశా

విశాలాంధ్ర - కోసిగి : గత వారం స్థానిక గాంధీ నగర్ కాలనీలో నివాసముంటున్న మృతుడు జిల్లేడాకుల నాగరాజు అలియాస్ ఎల్లిపాయల నాగరాజును 30వ తేదీ గుర్తు తెలియని వ్యక్తులు దారుణ హత్య చేయడంతో మృతుని భార్య చిట్టెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఏరిషా వలి, ఎస్సై సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా కౌతాళం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డితో కలిసి విచారణ చేపట్టడం జరిగిందనీ పోలీసులు తెలిపారు. హత్య కేసు నమోదు చేసిన అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ , డిఎస్పి సీతారామయ్య ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ ఏరిషావలి మాట్లాడుతూ హత్యకు గల కారణాలను తెలియజేశారు. నిందితుడు స్థానిక గాంధీనగర్ చెందిన నాగిరెడ్డి అలియాస్ చేపల రాజు, అలియాస్ నాగరాజు అనే యువకుడిని అదుపులో తీసుకుని విచారించగా తన కుటుంబ సభ్యులపై చులకన చేసి మాట్లాడటం, అసభ్యకరంగా ప్రవర్తించడం, వెకిలి చేష్టలతో వెక్కిరించడం వంటివి మృతుడు నాగరాజు చేసేవాడని, గతంలో మృతునికి నిందితునికి గొడవ సైతం అయిందన్నారు. ఈ విషయంపై పలుమార్లు హెచ్చరించిన పదేపదే అలాగే చేష్టలు చేయడంతో విసుగెత్తి హత్య చేసినట్లు నిందితుడు తెలిపాడన్నారు. హత్య చేయడానికి ఉపయోగించిన కొడవలిని గుజిరీలో కొనడం జరిగిందని, గత కొన్ని రోజులుగా మృతులు ఎక్కడెక్కడ ఉంటున్నాడో ,ఎక్కడికి వెళ్తున్నాడు పూర్తిగా అవగాహనకు వచ్చి 30వ తేదీ తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లిన సమయంలో వేట కొడవలితో నరికి చంపడం జరిగిందన్నారు. దాడి చేసి చంపిన తరువాత తన బైకుపై ఎల్ఎల్సీ కాలువ మీదుగా డి.బెళగల్ గ్రామ సమీపాన ఉన్న చెరువులో తను వేసుకున్న బట్టలను, బూట్లను చిన్న చిన్న వస్తువులను కాల్చివేయడం జరిగిందని హత్య చేయడానికి ఉపయోగించిన కొడవలిని, సంచిని ముళ్ళ పొదల్లో పారివేయడం జరిగిందని ,అక్కడి నుంచి మాలపల్లి , పల్లెపాడు వయా చింతకుంట మీదుగా కోసిగికి రావడం జరిగిందన్నారు. మధ్యలో చింతకుంట సమీపంలో బైకు అదుపుతప్పి కింద పడటంతో తన ఎడమ చేతికి గాయమైందని చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా హత్య చేసి తిరుగు ప్రయాణంలో తన ఇంటి నుంచి తల్లిదండ్రులు ఫోన్ చేశారనీ, ఎక్కడున్నావని కనుక్కున్నారనీ గ్రౌండ్ లో ఉన్నట్టు చెప్పాననీ నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. అదేవిధంగా ఫోన్ కాల్ డంప్ చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ఎలాంటి ఆధారాలు లేని ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ, దర్యాప్తు చేసి ముద్దాయిని అదుపులో తీసుకుని విచారించడంతో నేరము ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. ఆధారాలు లేని కేసులో చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐలకు, పోలీస్ సిబ్బందికి అభినందించారు. కేసు నమోదు చేసిన అనంతరం రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - చిప్పగిరి : కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాబురావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు ఆర్ అండ్ బి విశ్రాంతి భవనము నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆలూరు అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నిర్వహించడం జరిగింది. కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి తో పాటు రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. అనంతరం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తుంబలబీడు లక్ష్మన్న, చిప్పగిరి మండలం పార్టీ అధ్యక్షులుగా దేగల హాలు మంజునాథ్, ఆస్పరి మండల అధ్యక్షునిగా గిడ్డయ్య, దేవనకొండ మండల అధ్యక్షులుగా వెంకన్న, హొలగుంద మండల అధ్యక్షులుగా అమానుల్లా, హాలహర్వి మండల అధ్యక్షులుగా పడదప్ప స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కరుణాకరన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రమీలమ్మ, తెర్నేకల్ లో వెంకట్ రెడ్డి, మహేంద్ర నాయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిప్పగిరి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఈనెల 18,19 తేదీలలో ఎమ్మిగనూరు పట్టణంలో జరుగు రైతు సంఘం 10వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం 104 బసాపురం గ్రామంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు నరసప్ప సిపిఐ మాజీ మండల కార్యదర్శి బసాపురం గోపాల్ గడపగడప తిరుగుతూ రైతులకు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయం పట్ల వ్యవసాయ కూలీల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తు ఉద్యమాలకు జరగబోయే మహాసభలు నుంచే ప్రారంభం అవుతుందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రైతులు బిజెపి వైసిపి పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కరెంటు ఈరన్న, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర - కల్లూరు : ఉన్నతి మహిళ శక్తి ద్విచక్ర వాహనాలను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని స్వగృహం దగ్గర కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉన్నతి మహిళా శక్తి ద్విచక్ర వాహనాలను కాటసాని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు పూలమాలలు బోకేలిచ్చి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నిరుపేద ఎస్సీ,ఎస్టీ మహిళలకు అండగా ఉంటూ వారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో పాటుపడుతునారన్నారు. మండలానికి రెండు వాహనాలు మాత్రమే మంజూరు కాగా ఆయా గ్రామాలలోని నాయకుల అభ్యున్నతి కోసం మండలంలో అధిక శాతం అనేక కుటుంబాలు ఆటో వాహనాలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారని తన దృష్టికి తీసుకురావడంతో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మండలానికి ఐదు వాహనాలను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తిపాడు, పెద్దటేకూరు గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా..?

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదని, వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మునిసిపల్ మైదానం నుంచి వికలాంగుల ఐక్య పోరుబాట యాత్రను చలో కర్నూల్ కలెక్టరేట్ కార్యక్రమాన్ని ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ పోరపాటు యాత్ర కార్యక్రమానికి వామపక్ష ప్రతిపక్ష రాజకీయ పార్టీలతో పాటు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కమతం వెంకటేష్, ఉపాధ్యక్షుడు ఈరన్న మాట్లాడారు. ప్రభుత్వం ప్రస్తుతం పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని వికలాంగుల పెన్షన్ ఆరువేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులు వినిపిస్తున్న ప్రతి డిమాండ్‌ను ప్రభుత్వాలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వికలాంగుల సమస్యలు పరిష్కరించలేని పక్షంలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో వికలాంగుల యొక్క ప్రభావాన్ని తప్పకుండా చూపిస్తామని హెచ్చరించారు. సంఘీభావం తెలిపేందుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు వెంకన్న,సిపిఎం పార్టీలతోపాటు టిడిపి టిడిపి రాష్ట్ర నాయకులు భూపాల్,మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప,బుద్ధారెడ్డి, మాల మహానాడు లక్ష్మీనారాయణ,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌టియు మండల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పత్తికొండ : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయు) పత్తికొండ మండల సమావేశం స్థానిక ఎస్టియు కార్యాలయంలో మండల అధ్యక్షులు బలరాముడు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్స్ కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ, జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. మండల నూతన కమిటీ ఎన్నికల పరిశీలకులుగా ఎస్టియు సీనియర్ నాయకులు వీరస్వామి వ్యవహరించారు. పత్తికొండ మండల నూతన అధ్యక్షులుగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బలరాముడు, ఆర్థిక కార్యదర్శిగా మారుతి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: నగర పాలక సంస్థలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రొటోకాల్ పాటించని ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎనిమిదో వార్డు టిడిపి కార్పొరేటర్ పరమేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజనకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ చాంబర్లో డాక్టర్ సృజనకు వారు వినతిపత్రం అందజేశారు. టిడిపి వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు ఇంజనీరింగ్ అధికారులు సమాచారం ఇవ్వడం లేదని, ప్రొటోకాల్ ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో యువత తెలుగు అధ్యక్షులు అబ్బాస్, మాజీ కార్పొరేటర్ రామాంజనేయులు ఉన్నారు.

ఓటర్లను అత్యధికంగా చేర్పించండి

రాజకీయ పార్టీల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల సమావేశాన్ని నిర్వహించి వారి నుండి సమాచారం తీసుకున్నారు. రాష్ట్ర ఎలక్ట్రోల్ అధికారి సూచనలు వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 9 తారీఖు లోగా ఓటర్ల లిస్టులో ఉన్న సవరణలు సూచించాలని అన్ని పార్టీలను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ లకు తెలియజేస్తూ... ఈ సమ్మరీ రివిజన్ ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 3 లక్షల 81వేల ఫారంలు సవరణ కొరకు వచ్చాయని తెలియజేశారు. ముఖ్యంగా 18 మరియు 19 సంవత్సరాల వయసు కలవారి ఫారం లు ఇప్పటివరకు 27 వేలు వచ్చాయని తెలియజేశారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తెలియజేస్తూ అందుకుగాను ఈరోజు, రేపు అనగా డిసెంబర్ 9 వ తారీకు అర్ధరాత్రి వరకు ఆన్లైన్ లో ఓటర్ నమోదు మరియు సవరణలు కోసం నిర్దేశిత ఫారం ద్వారా చేయించాలని పార్టీలను కోరారు. ఈనెల 22 మరియు 23 తారీకు లోపల అన్ని సవరణలు పూర్తి చేసుకొని 27వ తారీకు నాటికి సంసిద్ధంగా ఉండి వచ్చిన అన్ని ఫారంలకు సమాధానాలు ఇస్తూ సూచనలు సరి చేసుకుంటూ , జనవరి 5వ తారీకు నాటికి ఓటరు సమానా తయారవుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు గుర్తించిన తప్పులు, సవరణ నిమిత్తం నిర్దేశిత ఫారం రూపం లో మాత్రమే ఈ రెండు రోజులు లోపల అందజేయాలని తెలిపారు. ఈ సమావేశానికి డిఆర్ఓ కే మధుసూదన్ రావు సంబంధిత అధికారులు ఎస్. ఎస్.ఎ ఏపీసీ వేణుగోపాల్, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి సలీం భాష , డ్వామా ఏ పీ డి మరియు రాజకీయ పార్టీల తరఫున వైయస్సార్సీపి నుండి పుల్లారెడ్డి, బిజెపి నుండి సాయి ప్రదీప్ మరియు నాగేంద్ర కుమార్ రెడ్డి ,ఆమ్ ఆద్మీ పార్టీ నుండి మహమ్మద్ షకీల్ ఖాన్, తెలుగుదేశం పార్టీ నుండి నవీన్ కుమార్ మరియు రాజు, సీపీఐ నుండి శ్రీనివాసులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 09, డిసెంబర్ 2023

పోలీసుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా.. జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర – నంద్యాల: పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ల, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 4 పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్సఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. ఈ కార్యాక్రమంలో ఎస్పీతో పాటు సిసి నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకిచ్చిన హామీలు అమలు చేయాలంటూ స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర – దేవనకొండ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులకి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో స్టేషన్ ఎస్సై భూపాలు డుకి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే విద్యార్థులందరికి ఎంత ఖర్చైనా భరిస్తాను. మీపిల్లలు డాక్టర్, ఇంజినీర్ ఇలా ఏ ది కావాలన్నా చదువుకోమనండి చదివించే పూచినాది. విద్యా ర్థులందరికి మేనమామగా ఉండి వారి పూర్తి బాధ్యత నేను తీసుకుంటానని నాడు ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి పాద యాత్ర లో హామీలు ఇచ్చారు. తీరా అధాకారంలోకి వచ్చే సరికి మాట తప్పి మడమ తిప్పడంతో పాటు కంసమామగా మారి విద్యార్థులను నట్టేట ముంచారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు పూర్తి చేయకపోగా ఉన్నత చదువులకు గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను సైతం నీరుగార్చారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించారు. నాణ్యమైన విద్య దొరకక విద్యార్థులందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఒక వైపు పాఠశాలలు మూసివేత, మరో వైపు ఉపాధ్యాయుల కొరత, ఇంకో వైపు పనికి రాని బైజూస్ లో అవినీతి మోతతో విద్యా వ్యవస్థను అథమ స్థాయికి చేర్చారు. అందుకే గడిచిన నాలుగున్నరేళ్లల్లో దాదాపు 7.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తరలిపోయారు. విద్యార్థుకు ఇచ్చే బూట్లు, స్కూల్ డ్రస్ ల్లోను అవినీతికి పాల్పడ్డారు. విశ్వవిద్యాలయాలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారు. ప్రతి పథకంలోను మోసపు, అబద్ధపు హామీలతో

విద్యార్థులందరికి నమ్మక ద్రోహం చేశారు. అందుకే నేడు ప్రతి ఒక్క విద్యార్థి నిన్ను మేమెందుకు నమ్మాలి జగన్ అని నినదీస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లలో జగన్మోహన్ రెడ్డి మీద ఫిర్యాదు చేసేందుకు విద్యార్థి లోకమంతా కదిలి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు బాలు తేజ మహేష్ మధు ఐ టీడీపీ రామాంజనేయులు నరేష్ తది తరులు పాల్గొన్నారు.

మందుల పిచికారి విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి

విశాలాంధ్ర – వెల్దుర్తి : రైతులు పురుగు మందులను పంటలకు పిచికారి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసు కోవాలని, లేని పక్షంలో ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్ కుమార్, వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్రెడ్డిలు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామానికి చెందిన మాసుంవలీ రైతు పొలం నందు పురుగు మందులు పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ మోహన్ విజయ్ కుమార్, ఎస్సై పి. చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ పురుగు మందులు మోతాదుకు మించి పిచికారి చేయడం వల్ల పంటలకు, రైతు యొక్క ఆరోగ్యానికి నష్టం వాటిల్లితుందన్నారు. విచక్షణారహితంగా జాగ్రత్తలు పాటించకుండా పురుగుల మందు పిచికారి చేయడం వల్ల కొన్ని సందర్భాలలో రైతుల నాడి దెబ్బతిని రైతు చనిపోవడానికి ఆస్కారం ఉందన్నారు. తగు జాగ్రత్తలు పాటించ కుండా పురుగు మందులు పిచికారి చేయడంతో దురదృష్టవశాత్తు రైతులకు ఏమైనా జరిగితే వారి కుటుంబం వీధిపాలౌతుందని, రైతుసోదరులు తప్పకుండాతగుజాగ్రత్తలుతీసుకోవాలన్నారు. పురుగు మందుల కంపెనీ ఆధ్వర్యంలో 50 మంది రైతులకు ఉచితంగా ఏడిఏ, ఎస్సైల చేతుల మీదుగా పురుగు మందుల పిచికారి సేఫ్టీకిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఎంఏఓ అక్బర్ భాష, సింజెంట కంపెనీ ప్రతినిధి వాసుదేవరెడ్డి, ఆర్బికె ఇంచార్జ్ సాంబశివుడు, రైతులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర – చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని కూలూరు రస్తాలో అక్రమంగా తరలిస్తున్న 101 బస్తాల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ సీఐ సునీల్ ఆధ్వర్యంలో పట్టుబడ్డాయి. ఎస్సై రమణయ్య తెలిపిన వివరాల మేరకు విజిలెన్స్ అధికారులకు అందిన సమాచారం మేరకు పట్టణంలోని కూలూరు రస్తా గుండా అక్రమంగా రేషన్ బియ్యం మినీ వ్యానులో తరలిపోతుండగా గుర్తించి దాడులు జరిపారన్నారు. మినీవ్యానులో దాదాపు 101బస్తాలు 51 క్వింటాళు. రేషన్ బియ్యం, నిందితుడు దస్తగిరిని అదుపులోకి తీసుకున్నామన్నారు.

ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

వైసీపీ అరాచక పాలన అడ్డుకట్ట వేద్దాం..!

ప్రాతకోటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాండ్ర

విశాలాంధ్ర –పగిద్యాల : రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనలో ప్రజలు విసిగిపోయారని నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రాతకోటలో శుక్రవారం'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'లో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సర్వోతోముకాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం ఖాయం అన్నారు.రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల వారూ వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపో యిందని, దాడులు, దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు నిత్యకృత్యమై పోయాయని ఆరోపించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని మండిపడ్డారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.2024 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. టీడీపీ

అధినేత, విజన్ ఉన్న నాయకుడన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ ఆర్గనైసింగ్ సెక్రటరీ జయసూర్య, తెలుగు యువత జిల్లా కార్యదర్శి పిపి. మద్దిలేటి, నాగశేషులు, బాలీశ్వరగౌడ్, శంకర్, మాబాషా, ఇస్మాయిల్, ఖాజా, బషీర్, కాశీ, ఖాదర్, అశోక్, మండల కన్వీనర్ మహేశ్వర రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబుతోనే పేదల జీవితాలకు భరోసా-బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర– బనగానపల్లె : టీడీపీ అధినేత చంద్రబాబుతోనే నిరుపేదల జీవితాలకు భరోసా లభిస్తుందని బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణం కరెంట్ ఆఫీస్ నందు 9వ రోజు బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు టీడీపీ పథకాలపై అవగాహన కల్పించారు. 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడంతో పాటు చంద్రబాబును సీఎంగా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆయా కుటుంబాలకు చేకూరే లబ్ధి గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బలగోపాల్ గోపాల్ రెడ్డి, జిల్లా టిడిపి వాణిజ్య విభాగ్య చైర్మన్ టంగుటూరి సీనయ్య, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, ఉపసర్పంచ్ బురానుద్దీ న్, సర్పంచ్ తులసి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,రామ మద్దిలేటిరెడ్డి, రాయలసీమ సలాం, కొణిదల పుల్లారెడ్డి, వెల్కమ్ అల్తాఫ్ , అత్తర్ కలాం, ఖాదర్ లాయర్ నాగేంద్ర, కృష్ణ నాయక్, నడిపి భూషణ్, శంకేశ్వర్ రెడ్డి , నారాయణరెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,పిఎ మురళి మోహన్ రెడ్డి టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు భిక్ష

విశాలాంధ్ర –కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలదారులకు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి పూజల అనంతరం మాలదారులకు ఆయన స్వయంగా భిక్షను వడ్డించారు. అయ్యప్ప స్వామి మాలఎంతో పవిత్రమైనదని, దీక్ష చేపట్టిన వారు ఆధ్యాత్మిక భక్తి భావంతో స్వామి వారిని అనుక్షణం మననం చేసుకుంటూ గడుపుతారన్నారు. కొలిమిగుండ్ల, పెట్నీకోట, ఇటిక్యాల, కనకాద్రిపల్లి, మీర్జాపురం గ్రామాల అయ్యప్ప మాలదారులు భిక్షలో పాల్గొన్నారు. వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు పేరం సత్యనారాయణ రెడ్డి, వీఆర్వో ప్రసాద్ రెడ్డి, మబ్బు శివరామిరెడ్డి, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

విశాలాంధ్ర– కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంటలోని జమ్మలమడుగు మలుపులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ ప్రజా సంఘం నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవెలకుంట్ల చరిత్రలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పట్టణ కేంద్రంలో ఏర్పాటుకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అనుమతితో విగ్రహ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్నివిధాలా సహాయ సహకారాలు అందించిన కోవెలకుంట్ల మేజర్గ్రామపంచాయతి సర్పంచ్ సరళ, ఉపసర్పంచ్ సూర్య నారాయణ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆయన ఆశయాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు.

డా.నాగేంద్ర, ఎస్సీఎస్టీ మానిటీరింగ్ సభ్యులు శ్రీనివాస్‌నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు లింగన్న, జనసేన నాయకులు గురప్ప, అప్పపోగు వెంకట సుబ్బయ్య, సీనియర్ న్యాయవాది ఆంజనేయులు, డీలర్ అసోసియేషన్ నాయకులు విశ్వనాథం,దళిత పోరాట నాయకులు నవీన్, రఘు, రమేష్, మహిళా సంఘం నాయకురాలు రంగమ్మ, రాములమ్మ, చాందిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరు వివాహ వేడుకలు

విశాలాంధ్ర – కల్లూరు : గౌరు దంపతుల వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నగరంలోని గౌరు స్వగృహంలోఉలిందకొండ టీడీపీ నాయకులు యుద్ధం రమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకును గౌరు దంపతులు కట్ చేశారు. మండలంలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గౌరు దంపతులను పూలమాలలు బొకేలు అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. గౌరు దంపతుల వివాహ వేడుకలను పురస్కరించుకొని మండలంలో ఆయా గ్రామాల్లోని కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి వివాహ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహేష్ , శేఖర్ చౌదరి, సుబ్బరాయుడు, శీను, నాగరాజు , మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కృష్ణదేవరాయలు విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయింపు

విశాలాంధ్ర బనగానపల్లె: శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటుకు పెట్రోల్ బంక్ కూడలిలోని 4 లైన్ రోడ్డులో పోలీసు స్టేషన్ వద్ద శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినట్లు కృష్ణదేవ రాయల బలిజ సంఘ నాయకులు తెలిపారు.శుక్రవారం స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్‌ను సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి వెంకటే శ్వర్లు అధ్యక్షతన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సంఘ అధ్యక్షుడు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, అవుకు బలిజ సంఘ అధ్యక్షుడు రమణ, గౌరవాధ్యక్షుడు రామసుబ్బయ్య, పలుకూరు నీలి రమేష్, శ్రీనివాసులుతో పాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హక్కులు-రక్షణ చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర – బనగానపల్లె: పట్టణంలోని ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వినియోగ దారుల హక్కులు,రక్షణ చట్టాలపై చిత్రపటం ద్వా రా ప్రదర్శన నిర్వహించా రు. శుక్రవారం వాణిజ్య శాస్త్రం విభాగం అధ్యాప కులు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫోటో ఎగ్జిబిషన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ.స్వర్ణలతాదేవి ప్రారంభించారు. వాణిజ్యశాస్త్రం అధ్యా పకుడు రామకృష్ణ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను పరిరక్షించ డానికి అమలవుతున్న వివిధ చట్టాలలో 1986లో వచ్చిన వినియోగదారు రక్షణచట్టం అత్యంత ముఖ్యమైన చట్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డా. బడే సాహెబ్, అధ్యాపకులు రామకృష్ణ, సూర్యనారాయణ రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, వసుంధర, నాగతిమ్మయ్య, రవి, నాగ రాజు రెడ్డి,రామన్న,కౌసల్య, డా. కోటేశ్వరరావు, వరలక్ష్మి, వహీదా, నాగ రాజు, సయ్యద్,సుబ్రహ్మణ్యం విద్యార్థులు పాల్గొన్నారు.

కార్తిక సోమవారానికి కాచింతల క్షేత్రంలో భారీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణ శివార్లలో వకుళ నది ఒడ్డున వెలసిన కాశింతల క్షేత్రంలోనీ కాశివిశ్వేశ్వర స్వామి కాశీకి ప్రతిరూపముగా కోరిన కోరికలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి కెక్కారు. క్షేత్రం ఎదుట వకుళనది గలగల పారుతుండగా భక్తులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ స్వామిని దర్శించుకుంటున్నారు. ప్రతి ఏటా కార్తిక కడ సోమవారం రోజున భక్తులతో క్షేత్రం పోటెత్తుతున్నది. ఆలయానికి ఎదురుగా ఉండే వనంలో పెద్ద చింతకుంట గ్రామ నాయకులు గత 31 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భారీగా తరలివచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఆళ్లగడ్డ డిఎస్పి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో అర్బన్ సీఐ రమేష్ బాబు, ఎస్సై వెంకట రెడ్డిలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.



భక్తులకు అన్నదానం: కార్తీక కడ సోమవారం సందర్భంగా క్షేత్రానికి ఎదురుగా ఉన్న వనంలో ఈనెల 11న వనభోజనానికి హాజరయ్యే భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మహాలక్ష్మి సంస్థల అధినేత ఇంజేటి రంగేశ్వరరెడ్డి తెలిపారు. సుమారు లక్ష మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించాలని నిర్ణయించామన్నారు. గత 31 సంవత్సరాల నుంచి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భక్తులకు వినోదాన్ని అందించేందుకు రేలారే రేలా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించి ఎదురుగా ఉన్న వనములో అన్నప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.

బాలలు పనిలో ఉంటే చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర – శిరివెళ్ల : అభం శుభం తెలియని చిన్నారులు బడికి వెళ్లి విద్యా బుద్ధులు నేర్చు కోవాల్సిన బాలలు పనిలో ఉంటే చట్టరీత్యా నేరమని శిరివెళ్ల ఈవో నాగేంద్ర పేర్కొన్నారు. శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలో బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలని ర్యాలీ నిర్వహించి విద్య యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. బడికి వెళ్లాల్సిన వారిని పనికి తీసుకువెళ్లినా పనిలో పెట్టుకున్నా ఇరువురిపై చట్టం పైన తగినచర్యలు తీసుకుంటుందన్నారు.బడి ఈడు చిన్నారులను అందరిని తల్లిదండ్రులు బడికి పంపే ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. శిరివెళ్ల గ్రామపంచాయతీ సీనియర్ అసిస్టెంట్లు సుబ్రహ్మణ్యం, నవీన్‌రెడ్డి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్,సిబ్బంది, బిల్ కలెక్టర్ అన్వర్, గిరి, సీపీ ఆపరేటర్ నయం భాష తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర – క్రిష్ణగిరి : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జి రంజిత్ కర్ని అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోకులపాడు , తోగర్చేడు గ్రామాల్లో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత సంకల్పయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలుసంక్షేమ పథకాలపై వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉ దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్, రేషన్ పంపిణీ, హౌసింగ్, ఉపాధి హామీ తదితర సబ్సిడీలతో కూడిన పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎం అండ్ హెచ్ ఓ రామ గిడ్డయ్య ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామస్వామి బిజెపి వెల్దుర్తి మండల ఇన్చార్జి రామనాయుడు క్రిష్ణగిరి మండల బిజెపి నాయకులు రామలింగం, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాబు భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

విశాలాంధ్ర –చాగలమర్రి :బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు వేగవంతం చేయాలని ఆళ్లగడ్డ టిడిపి నాయకులు భార్గవ్ రామ్ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని మహబూబ్ టాకీస్ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎంఎస్ అన్సర్ భాష ఆధ్వర్యంలో చాగలమర్రి పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూతూ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమము 9వ తేదిన చివరి రోజు కనుక ఓటు నమోదు కాని వారు ఎవరు ఉన్నా వారి ఓటు నమోదును చేపించాలన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్లక్ష్యంగా తీసుకోకుండా సూపర్ సిక్స్ పథకాలనే కాకుండా బాబు వస్తే మేలు జరిగే కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి నమ్మకం కలిగించి వారికి భరోసాగా ఉండాలన్నారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇవన్నీ అమలు చేయడం ఖచ్చితంగా జరుగుతుందన్నారు. త్వరలోనే భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యాత రెడ్డి పట్టణంలో పర్యటిస్తారని ఈలోపు భవిష్యత్తు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కార్యకర్తలను కోరారు నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి దేశం పార్టీ విజయం సాధించి భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమి

హుస్సేన్ వల్లి కొలిమి షరీఫ్ ప్రధాన కార్యదర్శి ఆనీఫ్, వార్డు సభ్యులు మౌలాలి,టిడిపి నాయకులు జెట్టి నాగరాజు, జెట్టి బాలుడు, ప్రచార కార్యదర్శి గఫార్,బషీర్, రియాజ్,ఇర్షాద్, గుత్తి నర్సింహులు, ఖాజారసూల్, నూర్ భాషా,ఖలీల్అబ్దుల్లా ఖాదర్ కె ఆర్ కె రవి,రాజేష్,మదార్‌వలి, హుసేని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం-జిల్లా అధ్యక్షుడు బాబురావు

విశాలాంధ్ర – ఆదోని రూరల్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను విభజన చేసిన కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాబురావు తెలియజేశారు. శుక్రవారం రెడ్డి భవన్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నియోజకవర్గం అధ్యక్షతన జరిగింది. సమావేశ ఉద్దేశించి బాబురావు మాట్లాడుతూ విభజనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను సాధించుకోవడంలో వైసిపి ప్రభుత్వం, అమలు చేయడంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలం చెందిందని ఆగ్రహ వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జగన్ ప్రభుత్వం డబల్ ఇంజన్ పేరుతో రాష్ట్రాన్నే సర్వనాశనం చేశారని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న మోడీ అమిత్షాలు ఆడిస్తున్న ఆట కీలుబొమ్మగా మారిన వైయస్ జగన్ పాలన ఆంధ్ర రాష్ట్రానికే సిగ్గుచేటు అన్నారు. పాలక పక్ష పార్టీలైన రాష్ట్రం పొందాల్సిన హక్కులను పోరాడి సాధించుకోవాల్సింది పోయి కేంద్ర బిజెపి ప్రభుత్వంతో చేతులు కలిపి ఐదు కోట్ల ఆంధ్రులకు అన్యాయం చేయడం సరైన ధోరణి కాదని విమర్శించారు. మొన్న జరిగిన కర్ణాటక రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, త్వరలో ఆంధ్ర రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికలపై కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, ప్రతి కార్యకర్త నాయకులు సమానంతో సైనికులుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు టిడిపి వైసిపి ప్రభుత్వాల పనితీరు చూసి విసిగి చెంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ప్రజలు కోరుతున్నట్లు చెప్పుకొచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలు బిజెపి వైసిపి ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తాయని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అగ్రగామిగా తీర్చిదిద్దరమే కాంగ్రెస్ పార్టీ అజెండాగా మలుచుకుందని తెలియజేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జిగా గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కండక్ట్ చేసిన వ్యక్తినే ఇన్చార్జిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఆదోని నియోజకవర్గ

ఇన్చార్జిగా నీలకంఠపును కొనసాగిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బాబూరావు తెలియజేశారు. సమావేశం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజాసంఘాల నాయకులు, పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ దేవరాజ్ దో,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సాయినాథ్,ఎంఎండి నూర్, శ్రీనీత్, మాణిక్యరాజు, జయరాం, మద్దిలేటి,రాము తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ బరిలో ఎస్.డి.పి.ఐ.

విశాలాంధ్ర – వెలుగోడు : 2024లో జరగనున్న ఎన్నికల్లో శ్రీశైలం నియోజకవర్గంలో ఎస్‌డిపిఐ అభ్యర్థిని బరిలో నిలపనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు హుస్సేన్ భాష అధ్యక్షతన అసెంబ్లీ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ త్వరలో శ్రీశైలం అసెంబ్లీకి అభ్యర్థిని ప్రకటిస్తామని అన్నారు. ఎన్నికలు దగ్గర లో ఉన్నాయి కాబట్టి పార్టీ ప్రెసిడెంట్, సెక్రటరీ కార్యకర్తలు అందరూ పార్టీ కార్యక్రమాలలో క్రియాశీలకంగా

పాల్గొనాలని గ్రాస్ రూట్ లెవెల్ లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఇంటింటికి తిరిగి పార్టీ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. మరియు రాబోయే ఎన్నికల్లో తీసుకోవల్సిన విధివిధానాలను కార్యకర్తలకు తెలియచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీశైలం అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సద్దాం, ట్రెజరర్ అమన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – వెల్దుర్తి : గ్రామాభివృద్ధి కొరకు, మండల ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో, పంట పొలాల్లో గంగమ్మతల్లి ఎల్లప్పుడు నిండుగా ఉండి రైతుల కళ్ళలో ఆందనబాష్పాలా ఆవిరి కాకూడదనే ఆశతో, వ్యాపారాలు సమృద్ధిగా జరిగి ఎలాంటి విపత్తులు రాకూడదనే ఆశయంతో ఈనెల 11వ తేదిన పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయం నుండి ఉదయం 7:00 గంటలకు మండల కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీకామేశ్వరి సహిత బ్రహ్మగుండేశ్వర క్షేత్రం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని ప్రకటనలో పిలుపునిచ్చారు.